ChimataMusic.com

## అందగాడా అందవేరా.. అందమంతా అందుకోరా..

**చిత్రం : రాజు-రాణి-జాకీ (1984)**

**పాడినవారు: S P బాలు, S జానకి**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: రాజన్ - నాగేంద్ర**

---

**పల్లవి:**

అందగాడా అందవేరా.. అందమంతా అందుకోరా..

అలగి తొలగి జరిగి పోకు సందెకాడ..

కరిగిపోతే తిరిగిరాదు కౌగిలింత..

చెంతకొచ్చి చింత తీర్చరా..

తోడు రాకుంటే.. ఈడు ఎందుకంట?

తోడు రాకుంటే.. ఈడు ఎందుకంట?

అందగాడా అందవేరా..అందమంతా అందుకోరా..

అలగి తొలగి జరిగి పోకు సందెకాడ..

**చరణం 1:**

గుండె గుబులుతో.. కునుకు పట్టదు..

జాబిల్లి ఎంత కన్ను కొట్టిపోతది..

ముద్దు తీరక ముద్ద ముట్టదు..

నా కన్నె ఈడుకున్న కొత్త ఆకలి..

గుండె గుబులుతో.. కునుకు పట్టదు..
జాబిల్లి ఎంత కన్ను కొట్టిపోతది..
ముద్దు తీరక ముద్ద ముట్టదు..
నా కన్నె ఈడుకున్న కొత్త ఆకలి..
చక్కలిగిలి పుడుతోంది మళ్ళీ మళ్ళీ..

అమ్మదొంగా.. అందుతానా..
నా సామిరంగా.. లొంగుతానా..
అసలు సిసలు రంగు తెలుసు సందెకాడ..
సరసజేరి సరసమేల మాపటేళ..

కోల కళ్ళ కోమలాంగిరో..
తోడు నువ్వైతే ఈడు దండగంట..
తోడు నువ్వైతే ఈడు దండగంట..

అమ్మదొంగా.. అందుతానా..
నా సామిరంగా.. లొంగుతానా..
అసలు సిసలు రంగు తెలుసు సందెకాడ..
సరసజేరి సరసమేల మాపటేళ..

**చరణం 2:**

తొండ ముదిరితే ఊసరవెల్లి..
ఏ రంగుకు ఆ రాగం అందుకుంటది..
రూపు మారితే చూపు మారదు..
ఆ మనసుకు ఈ మనసే అద్దమౌతది..

తొండ ముదిరితే ఊసరవెల్లి..

ఏ రంగుకు ఆ రాగం అందుకుంటది..
రూపు మారితే చూపు మారదు..
ఆ మనసుకు ఈ మనసే అద్దమౌతది..
తిక్కకుదిరిపోయిందా హాళ్ళి హాళ్ళి..

అమ్మదొంగా.. అందుతానా..
నా సామిరంగా.. లొంగుతానా..
అసలు సిసలు రంగు తెలుసు సందెకాడ..
సరసజేరి సరసమేల మాపటేళ..
కోల కళ్ళ కోమలాంగిరో..
తోడు నువ్వైతే.. ఈడు దండగంట..
తోడు నువ్వైతే.. ఈడు దండగంట..

అందగాడా అందవేరా.. అందమంతా అందుకోరా..
అమ్మదొంగా.. అందుతానా..
అలగి తొలగి జరిగి పోకు సందేకాడ..
అసలు సిసలు రంగు తెలుసు సందెకాడ..